క్లుప్తంగా

నవోదయ దరఖాస్తుల గడువు మళ్లీ పొడిగింపు

న్యాల్‌కల్(జహీరాబాద్): వర్గల్‌లోని నవోదయ విద్యాలయంలో 2026–2027 సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తుల స్వీకరణ గడువును ప్రభుత్వం మళ్లీ పొడిగించింది. దరఖాస్తుల గడువు జూలై 29 వరకు ఉండగా, విద్యార్థుల సౌకర్యార్థం ఆ గడువును ఆగస్టు 13 వరకు పొడిగించింది. ఈనెల 27 వరకు పొడిగించినట్లు ఎంఈఓ మారుతి రాథోడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల లేదా ప్రభుత్వంచే గుర్తింపు పొందిన పాఠశాలలో ప్రస్తుతం 5వ తరగతి చదువుతూ.. 1మే 2014, 31జూలై 2016 మధ్య జన్మించి ఉండాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులను వెంటనే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

గ్రామస్తులకు మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న కమిషనర్

జిన్నారం(పటాన్‌చెరు): గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామస్తులకు స్థానిక రాక్స్ సాండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా 400 మామిడి, పనస మొక్కలను కమిషనర్ వెంకట రామయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ... సంస్థ నిర్వాహకులు ఉచితంగా మొక్కలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ వన మహోత్సవంలో విధిగా మొక్కలు నాటాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, విద్యార్థి విభాగం నాయకులు విజయ్‌కుమార్‌గౌడ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, సంస్థ ప్రతినిధి సుబ్బారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు భేష్



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్: మున్సిపాలిటీ పరిధిలోని పరిశుభ్రత విషయంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు బాగున్నాయని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం పారిశుద్ధ్య కార్మికులకు గుర్తింపు కార్డులు, దుస్తులు, పట్టు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల వేతనాల పెంపునకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కమిషనర్ జగ్జీవన్, మేనేజర్ వెంకటశివయ్య, శానిటరీ అధికారి శ్రీనివాస్, మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి



కార్పొరేటర్ పుష్పకు సమస్యలను వివరిస్తున్న కాలనీవాసులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాలనీల్లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ బి.పుష్ప అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ 14వ బ్లాక్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో కాలనీవాసులు డ్రైనేజీ సమస్యను తన దృష్టికి తెచ్చారు. అందులో భాగంగా నూతన పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, నరసింహ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన

మునిపల్లి(అందోల్): లింగంపల్లి బాలుర గురుకుల పాఠశాలలో గురువారం మాదకద్రవ్యాల నియంత్రణపై మునిపల్లి పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ.జగదీశ్ మాట్లాడుతూ గంజాయి, గుట్కా, తంబాకు, వైన్ వంటి వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురభి చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

హాస్టళ్లల్లో తప్పుడు లెక్కలు!

- విద్యార్థులు లేకున్నా ఉన్నట్లు అప్రూవ్
- విమర్శలకు తావిస్తున్న వార్డెన్ల వ్యవహారం



అడ్వైజరీ కమిటీలో వార్డెన్లు, అధికారులు

నారాయణఖేడ్: ఓవైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పడిపోతుండగా నియోజకవర్గంలోని సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటం విమర్శలకు తావిస్తోంది. మంగళవారం ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన హాస్టల్ వెల్ఫేర్ సమావేశంలో పలువురు వార్డెన్లు, వసతిగృహాల ఇన్‌చార్జిలు తప్పుడు సమాచారం ఇచ్చి అప్రూవ్ చేసుకున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అసలు విద్యార్థులు లేకున్నా ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పేర్లను నమోదు చేసి హాస్టల్‌లో ఉంటున్నట్లు అప్రూవ్ చేసుకున్నట్లు తెలిసింది. ఇందుకు ఓ అధికారి చాకచక్యంగా వ్యవహరించారనే ఆరోపణలు వస్తున్నాయి. పరిశీలిస్తే.. మనూరు ఎస్సీ హాస్టల్‌లో 79మంది విద్యార్థులు రెన్యువల్ కాగా కొత్తగా 57 దరఖాస్తులు వచ్చినట్లు చూపారు. నిజాంపేట్‌లో 71మంది రెన్యువల్ అయితే 35 కొత్త దరఖాస్తులు, కల్హేర్‌లో 56 రెన్యువల్ అయితే 42మంది కొత్త దరఖాస్తులు. తడ్కల్‌లో 45 రెన్యువల్, 43మంది కొత్త దరఖాస్తులు వచ్చాయి. కంగిలో 42 రెన్యువల్ కాగా, 47 కొత్త దరఖాస్తులు, ఖేడ్ బాలికల 101 రెన్యువల్ అవ్వగా 43మంది కొత్త దరఖాస్తుల వచ్చాయి. జూకల్ ఆశ్రమ పాఠశాలలో 170 రెన్యూవల్, 77 కొత్త దరఖాస్తులు చూపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాలకు సంబంధించి 14 హాస్టళ్లల్లో చేరిన విద్యార్థులకు సంబంధించి అప్రూవ్ చేసేందుకు అడ్వైజరీ సమావేశం నిర్వహించారు.

మీటింగ్ కోసం వసూలు!

క్యాంపు కార్యాలయంలో అడ్వైజరీ సమావేశం నిర్వహించారు. ఇందుకు ఎలాంటి ఖర్చులు కాలేదు. కానీ ఓ అధికారి వార్డెన్ల వద్ద తలా ఇంత అంటూ వసూలు చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. హాస్టళ్ల నిర్వహణపై తరచూ ఆరోపణలు వస్తుండగా విద్యార్థుల చేరిక నుంచే అక్రమాలు బయటపడడం విమర్శలకు తావిస్తుంది.

పునరావాసం డబ్బులు ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్



సమావేశంలో మాట్లాడుతున్న రాంచందర్

జహీరాబాద్ టౌన్: నిమ్జ్‌లో భూములు కోల్పోయిన రైతులకు పునరావాసం డబ్బులు ఇవ్వాలన్నారు. అప్పటివరకు భూముల్లోకి ఎవరూ రావద్దని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రాంచందర్ తేల్చి చెప్పారు. గురువారం భూబాధితుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములు ఇచ్చిన రైతులకు పునరావాసం డబ్బులు చెల్లించాలన్నారు. డబ్బులు ఇవ్వకుండా పనులు చేపడుతున్నారని, బలవంతంగా రైతుల భూముల్లోకి వెళ్తే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. భూబాధితులందరికీ పునరావాసం డబ్బులు చెల్లించి, ఎకరానికి 120 గజాల భూమి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్ కుమార్, తుల్జారాం, బాలప్ప, మాణ్యాన్న, రామన్న, సంజీవులు, రాజులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు అమ్మితే చర్యలు

ఏఓ శ్రీనివాస్‌గౌడ్



కంది(సంగారెడ్డి): రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులను అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటామని కంది మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. గురువారం కంది మండలం బేగంపేటలో ఎరువులు దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణం బయట స్టాక్‌కు వివరాలు, విక్రయిస్తున్న ధరల పట్టికను పెట్టాలన్నారు. ఈపీజీఎస్ ద్వారా రైతుల ఆధార్‌కార్డును నమోదు చేసి ఎరువులను విక్రయించాలన్నారు. అలాగే, రైతులకు బిల్లులను తప్పకుండా ఇవ్వాలన్నారు. ప్రస్తుతం మండలంలో 60 మెట్రిక్ టన్నుల యూరియా, 45 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులు పంటలకు అవసరమైన మేరకే ఎరువులు, మందులను వినియోగించాలని, అధిక మోతాదులో వాడడం వల్ల దిగుబడి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



ఎల్ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: ప్రజల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లకు సంబంధించిన 41 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ.16,57,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వం సీఎం త్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి నెల లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు.

జహీరాబాద్ క్యాంపు కార్యాలయంలో..

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు రూ.8.34 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. జహీరాబాద్ మండలంలోని 7 మందికి రూ. 1.90 లక్షలు, మున్సిపల్ పరిధిలో 8 మందికి రూ. 2.25 లక్షలు, కోహీర్ మండలంలో 11 మందికి రూ. 4.19 లక్షల చెక్కులు అందజేశారు.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుపడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ కథనం ప్రకారం.. బుధవారం నిర్వహించిన తనిఖీల్లో 14 మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని గురువారం కోర్టులో హాజరుపరచగా పది మందికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున, మరో ఇద్దరికి రూ.1500 చొప్పున, మరో ఇద్దరికి రూ.2 వేలు చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

108లో మహిళ ప్రసవం



బిడ్డను కుటుంబసభ్యులకు అందజేస్తున్న సిబ్బంది

హత్నూర (సంగారెడ్డి): 108 అంబులెన్స్‌లో ఓ మహిళ ప్రసవం అయింది. హత్నూర మండలం బోర్పట్ల గ్రామానికి చెందిన బేగారి సుజాతకు గురువారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ చిరంజీవి, పైలెట్ రంజిత్ తక్షణమే స్పందించి బోరపట్లకు చేరుకొని సుజాతను ఆస్పత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలో మగబిడ్డకు జన్మనిచ్చింది. వీరిని సంగారెడ్డి మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు. కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత



పట్టుబడిన రేషన్ బియ్యంతో పోలీసులు

న్యాల్‌కల్(జహీరాబాద్): అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గురువారం హద్నూర్ పోలీసులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ సిబ్బందితో కలసి మండలంలోని గంగ్వార్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో టవేరా వాహనంలో 16 బస్తాల రేషన్ బియ్యాన్ని కర్నాటక ప్రాంతానికి తరలిస్తున్న సునీల్‌కుమార్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రేషన్ బియ్యం లబ్ధిదారుల వద్ద నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి కర్నాటకకు తరలించి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడని ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన 16 బస్తాల బియ్యం 8క్వింటాళ్ల వరకు ఉంటాయన్నారు. బియ్యాన్ని దిగ్వాల్‌లోని ఏఎంసీ కేంద్రానికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రతీ ఇంటిపై జెండా ఎగరవేయాలి



తిరంగా ర్యాలీలో గోదావరి, నాయకులు

బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి

పటాన్‌చెరు టౌన్: ప్రజల్లో జాతీయభావం పెంపొందించేందుకే హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. గురువారం పట్టణంలోని గాంధీ పార్క్ నుంచి పలు వీధుల మీదుగా జాతీయ జెండాతో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ర్యాలీ నిర్వహించమని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నాగసాని నరేష్, పట్టణ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నారాయణఖేడ్‌లో..

ఖేడ్‌లో..

నారాయణఖేడ్: ఖేడ్‌లో బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు సిందోల్ దశరథ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ నుంచి ప్రధాన రహదారుల గుండా ర్యాలీ సాగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పత్తిరి రామకృష్ణ మాట్లాడుతూ యువతలో జాతీయత, దేశభక్తి పెంపొందించాలనే లక్ష్యంతో ర్యాలీ చేపట్టామన్నారు. పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

డబుల్ ఇళ్ల పంపిణీలో గందరగోళం



ఇళ్ల తాళాలు అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

జహీరాబాద్ టౌన్: మండలంలోని హోతి(కె) వద్ద నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను గురువారం 530 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కొంత మంది లబ్ధిదారులపై అభ్యంతరాలు రావడంతో వారికి ఇళ్ల తాళాలు ఇవ్వలేదు. తమకు సర్టిఫికెట్లను ఇచ్చి ఇప్పుడు ఎందుకు ఇళ్లు ఇవ్వడంలేదని ప్రశ్నించడంతో కొంత సేపు గందరగోళం నెలకొంది. సర్టిఫికెట్లు ఉన్న వారందరికీ ఇళ్ల తాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు పేర్కొనడంతో వారంతా అధికారులను నిలదీశారు. జాబితాలో అనర్హులకు చోటు కల్పించారన్న ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టి అభ్యంతరాలు వచ్చిన 130 మందికి ఇంటి తాళాలు ఇవ్వలేదు. దీంతో వీరంతా ఆందోళనకు దిగారు. సర్టిఫికెట్లతో నిరసన తెలిపి అధికారులను నిలదీశారు. పెద్ద సంఖ్యలో వచ్చిన పోలీసులు రంగప్రవేశం చేసి వారికి నచ్చజెప్పారు. ఫిర్యాదుల రావడంతో కొంత మందికి పంపిణీ చేయలేదని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అర్హులైన వారికి తిరిగి ఇళ్లను పంపిణీ చేస్తామని అధికారులు చెప్పారు.

అర్హులందరికి ఇళ్లు ఇస్తాం: ఎంపీ సురేష్ షెట్కార్

అర్హులందరికీ ఇళ్లను ఇస్తామని ఎంపీ.సురేష్ షట్కార్ అన్నారు. పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులకు తాళాలు ఇచ్చారు. కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు అధ్యక్షత వహిస్తుండటంతో ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు లేక తన అధ్యక్షతన కార్యక్రమం జరగాలని, ప్రొటోకాల్ పాటించకుండా నాయకుడితో ఎలా నిర్వహిస్తారని మండిపడ్డారు. డ్రా ద్వారా ఎంపిక చేసిన 660 మందికి ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిధర్‌రెడ్డి, ఆర్డీఓ రాంరెడ్డి, తహసీల్దార్ దశరథ్ పాల్గొన్నారు.

కార్మికులకు రెగ్యులర్‌గా వేతనాలు



సమావేశంలో మాట్లాడుతున్న సాయిలు

సంగారెడ్డి ఎడ్యుకేషన్: గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెల రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శులు సాయిలు డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాలను అద్దంలా శుభ్రం చేస్తున్నా సరిగ్గా వేతనాలు రావడం లేదన్నారు. మూడు నెలల నుంచి వేతనాలు రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా మహాసభ ఈ నెల 17న జోగిపేటలో ఉంటుందని, పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్తయ్య, దశరథ్ నాయకులు శంకర్, నగేష్ ,యాదమ్మ, అశోక్, రాబర్ట్, వెంకటయ్య, మహేశ్, యాదయ్య, ఎల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి క్రీడలు దోహదం

సంగారెడ్డి : ఆటలతో ఆరోగ్యంగా ఉంటామని ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అన్నారు. ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామోత్సవం వేడుకకు సంబంధించిన వాల్‌పోస్టరును ఎమ్మెల్యే ప్రభాకర్ గురువారం ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆటలు, వినోదం, అంతరించిపోతున్న సంప్రదాయ కళల పునరుద్ధరణే లక్ష్యంగా గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

సంక్షిప్త వార్తలు

◆ ఖేడ్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

నారాయణఖేడ్: భారీ వర్షాల నేపథ్యంలో ఖేడ్ డివిజన్‌కు సంబంధించి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు సబ్‌కలెక్టర్ ఉమాహారతి తెలిపారు. డివిజన్ పరిధిలో ఎక్కడైనా వర్షాలతో ఇబ్బందులు పడుతూ సహాయం కావాలంటే 9550375297, 9177324845 హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

◆ ప్రజా సంక్షేమమే ధ్యేయం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సీడీసీ చైర్మన్ రాంరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కంబాలపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇళ్లు లేని ప్రతి నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలను కేటాయించడం దేశంలో మరెక్కడా లేదన్నారు.

◆ నేడు మాంసం దుకాణాలు బంద్

నారాయణఖేడ్: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని రకాల మాంసం దుకాణాలను మూసేయాలని కమిషనర్ జగ్జీవన్ దుకాణ యాజమానులకు సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా మాంసం దుకాణాలు తెరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

◆ 17న శ్రీశైలానికి ప్రత్యేక బస్సు

నారాయణఖేడ్: శ్రావణమాసం పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక టూర్ ప్యాకేజీ కింద ఖేడ్ నుంచి శ్రీశైలానికి ప్రత్యేక సూపర్ డీలక్స్ బస్సును నడుపుతున్నట్లు ఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య తెలిపారు. ఈనెల 17న ఉ. 8 గంటలకు ఖేడ్ జంట గ్రామం మంగల్‌పేట్ బస్టాండ్ నుంచి బస్సు బయలుదేరి సా. 6 గంటలకు శ్రీశైలానికి చేరుకుంటుందన్నారు. దర్శనం అనంతరం మరుసటి రోజు ఉదయం అక్కడి నుంచి బయలు దేరి రాత్రికి ఖేడ్‌కు చేరుకుంటుందని తెలిపారు. ఒకొక్కరికి రాను, పోను చార్జీ రూ.1,700లని వివరించారు. 30 మంది ప్రయాణికులు ఎక్కడుంటే అక్కడికే బస్సును పంపడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పూర్తి వివరాలు 9959223170, 9441071134, 9676667703 నంబర్లో సంప్రదించి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

◆ నూతన వధూవరులకు ఆశీర్వాదం

సంగారెడ్డి: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్యప్రభు కూతురి వివాహానికి హాజరై మాజీ మంత్రి కేటీఆర్ ఆశీర్వదించారు. అలాగే సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ వేడుకలో పాల్గొన్నారు. వేడుకలో ట్రేడ్ ప్రమోషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లత విజేందర్ రెడ్డి, కౌన్సిలర్ రామప్ప, కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, మల్లేశం, అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.



